


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

09 డిసెంబర్,2024 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


ఆలయాల్లో చోరికి పాల్పడ్డ

# దొంగ అరెస్టు

◆ పంచలోహ విగ్రహాలు,రూ.1.79లక్షలు స్వాధీనం : డిఎస్పి రాజశేఖర్రాజు





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 8:–** మిర్యాలగూడ రూరల్ స్టేషన్ పరిధిలోని గణేష్ నగర్ లో ఈ నెల 6 రాత్రి 9.30 గంటలు 11.30 గంటల మధ్యలో ఒక గుర్తు తెలియని దొంగ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం గర్భగుడిలో చోరికి పాల్పడిన దొంగను అరెస్టు చేసి పంచలోహ విగ్రహాలు, రూ.1.79లక్షలు స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భగుడి గ్రీల్స్ కు వేసిన ఉన్న తాళం పగులగొట్టి, గుడిలోని పంచలోహ ఉత్సవ విగ్రహాలు పార్వతి, శంకరుడు, చండీశ్వరుడు, పార్వతీ మూలవిరాట్ షతారం, 4 గ్రాముల రెండు బంగారు పుస్తెలు దొంగిలించుకొని పోయినారని ఇచ్చిన దరఖాస్తు అండర్ సెక్షన్ 331(4),305 బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కె. వీరబాబు, ఎస్.ఐ పి.లోకేశ్ పరిశోదన ప్రారంభించారన్నారు.కేసు దర్యాప్తులో భాగంగా గుడి దగ్గరలో బిగించి ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి గుడిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఆనవాళ్లతో నిఘా ముమ్మరం చేసినారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుఝామున 5 గంటలకు ఆలగడప టోల్-గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గణేశ్ నగర్ శివాలయంలో దొంగిలించిన విగ్రహాలు, రెండు పుస్తెలు, అన్నీ తెల్లని బస్తా సంచిలో కనబడకుండా పండ్ల ట్రే లో పెట్టుకొని నెంబరు లేని టీవీఎస్ ఎక్స్ఎల్ బండిపై కోదాడ వైపుకు వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారని తెలిపారు.నిందితుడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన వాడని మిర్యాలగూడ పట్టణం బాపూజినగర్ అత్తగారింటికి వచ్చి పోతూ గతంలో ఆగస్టు నెలలో యాదగిరిపల్లి గ్రామ శివారులోని శ్రీపార్వతీ సమేత ఆగస్తేశ్వరస్వామి దేవాలయంలో రాత్రి వేళ గుడి తలుపు తాళాలు పగుల గొట్టి 4 అమ్మవారి చీరలు దొంగిలించుకొని పోయాడన్నారు. మరల గత 15 రోజుల నుండి ఇక్కడే ఉంటూ గణేశ్ నగర్ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి గుడిలో దొంగతనం చేసినాడన్నారు. 24 గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుని పట్టుకుని, పూర్తిగా కేసు ప్రాపర్టీని స్వాధిన పర్చుకున్న రూరల్ సిఐ కె.వీరబాబు, ఎస్ఐ పి.లోకేశ్, ఎఎస్ఐ డి.రాములునాయక్, కానిస్టేబుల్స్ ఎం.సైదా నాయక్, శంకర్ లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీసు పరిధి ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 4 మధ్యహ్నాం జరిగిన దొంగతనంలో రూ.1,80,000లు నగదు చోరి కాగా ఒకటో పట్టణ పోలీసులు 24 గంటలలో ఛేదించి రూ.1,79,000లు నగదు రికవరీ చేసినారన్నారు. కేసును ఛేదించిన మిర్యాలగూడ ఒన్ టౌన్ సిఐ కోట కరుణాకర్, ఎస్ఐ సుధీర్ కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోలియా రవికుమార్లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

బాంసేఫ్,రాష్ట్రీయ మూలవాసి సంఘ్

# కరపత్రాల ఆవిష్కరణ

◆ 41వ, భారత్ ముక్తి మోర్చా 14వ,జాతీయ సమావేశాల కరపత్రాలు



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 8:–** బాంసేప్ రాష్ట్రీయ మూలవాసి సంఘ్ 41వసంయుక్త జాతీయ సమావేశాలు ఈనెల 18, 19న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బీహార్ రాష్ట్రంలోని గయా జిల్లాలో ఔరా తాడ్ రైస్ మిల్లు ప్రక్కన మటిహానీ బోధిగయాలో జరుగుతాయని అలాగే భారత్ ముక్తి మోర్చా14వ జాతీయ సమావేశాలు ఈనెల 20 నుండి 22 వరకు జరుగుతాయని విజయవంతం చేయాలని ఆదివారం వారం కరపత్రాలను మిర్యాలగూడ పట్టణంలోని బహుజన ముక్తి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీరిశాల శ్రీనయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడుగు, బలహీన వర్గాల వారికి విజ్ఞప్తితో బాంసెఫ్ అనుబంధ సంఘాల కార్యకర్తలకు, మూలనివాసి బహుజన సమాజానికి చెందిన విద్యార్థులకు,యువకులకు, మహిళలకు, మేధావులకు, కార్మికులకు, కర్షకులకు సామాజిక మార్పును కోరే వారు కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంఘం సంక్షేమ కార్యదర్శి బంటు కవిత, ఆది మూలవాసి గిరిజన మహిళ పోరాట కార్యకర్త బుజ్జి పాల్గొన్నారు.

నాగేంద్రస్వామి ఆలయ నిర్మాణ భూమి పూజలో

# పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాదరణ పెరిగింది

## ◆ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రజాపాలనకి ఏడాది విజయాలపై సోషల్ మీడియాలో వైరల్

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 8:–** తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలని సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీనీ, ప్రజలు పదేళ్ల నియంత పాలనను తరిమికొట్టి ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుందని పేర్కొంటూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చేసిన కార్యక్రమాలు, విజయాలపై ఎమ్మెల్యే ఫోటోతో వివరంగా ఆదివారం వైరల్ చేశారు. సాధారణంగా ప్రగతి గురించి విలేఖరులకు గతంలో ఎమ్మెల్యేలు వివరించే ఆనవాయితీ ఉండే. నేడు సోషల్ మీడియా మరింత విస్తృతం కావడంతో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు, నమ్ముకున్నారు. ఇదే విధానాన్ని అవలంబిస్తూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రగతి గురించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జారీ అయిన ప్రగతి నివేదికను పేరు లేకుండా ఎమ్మెల్యే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా గ్రూపులో జారీ చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ భవిష్యత్తు కోసం కుల, మత, పార్టీ విబేధాలు లేకుండా సకల జనులు సంకల్పించి సామాజిక వేత్త బిఎల్ఆర్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా పాలన మొదలై సంవత్సరం పూర్తి అయ్యిందన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా ప్రజా ప్రభుత్వంలో ప్రజా నాయకుడు బిఎల్ఆర్ పాలనలో సంక్షేమం పొందినవారు ఎందరో ఉన్నారన్నారు. ఆడబిడ్డల కోసం ఉచిత బస్సు ప్రయాణంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 97 లక్షల 63 వేల 912 టికెట్స్ ఉచిత బస్సు ద్వారా మన ఆడబిడ్డలు ప్రయాణం చేసారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు అందించి మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 2కోట్ల, 62 లక్షల రూపాయలు చెల్లించి 69604 మంది గృహాలలో వెలుగులు నింపారన్నారు. కొన్ని వేల కుటుంబాలకు 500 రూపాయలకే సిలిండర్ అందించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 177 కోట్ల ,68 లక్షల,57 వేల 258 రూపాయలతో , 27,515 మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 834 మందికి 2కోట్ల,85 లక్షల 45 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది చనిపోతున్నారని ఇకపై అలా జరగకూడదని లక్ష్యంతో ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ. 150 కోట్లతో 4 ఫ్లైఓవర్స్, 4 అండర్ పాస్ రోడ్లకు శంకుస్థాపన చేశారన్నారు. అన్నం పెట్టే అన్నదాత నీటి కోసం ఇబ్బంది పడకూడదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 450 కోట్లతో 5 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో 5 నూతన డయాలసిస్ మిషన్స్ ఏర్పాటు చేయించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కరెంట్ కొరత ఉండకూడదని నూతనంగా 4 విద్యుత్ సబ్ స్టేషన్స్ మంజూరు చేయించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టాలు పొందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధి దారులకు పట్టాలను అందజేసి వారి కలను సాకారం చేసారు. మన మిర్యాలగూడ నియోజకవర్గ కీర్తిని పెంపొందించే మన పురాతన సంపద దేవాలయాల అభివృద్ధి లక్ష్యంగా అమనగల్లు, వాడపల్లి దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించారన్నారు. శాసనసభ్యులు అంటే కేవలం ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందించి చేతులు దులుపుకోవడం కాదన్నారు. బాధ్యతగా నియోజకవర్గ భవిష్యత్తు తన భవిష్యత్తు భావిస్తూ పనిచేయడమే ప్రథమ పౌరుడిగా తన కర్తవ్యం అనుకొని పనిచేసే నాయకుడు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రాష్ట్రంలో ఏ శాసనసభ్యులు లేని విధంగా 365 రోజులు, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యా సంస్థలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపామన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ లో డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండేలా నిత్యం హాస్పిటల్ సందర్శిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. పట్టణంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానియలై అసాంఘిక కార్యక్రమాలకు పల్పడుతున్నారని , శాంతి భద్రతలను కాపాడాలనే లక్ష్యంతో రాత్రి 11 తర్వాత పోలీస్ అధికారులతో ప్రత్యేక నిభందనలు చేసి పట్టణంలో క్రైమ్ నీ పూర్తిగా కట్టడి చేసామన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని పరిశు



భ్రంగా మార్చాలి అనే లక్ష్యంతో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించి కొత్త మేరకు పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పరిశ్రమలు అధికంగా ఉండి కాలుష్యం అధికంగా పెరుగుతుందని భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత మిర్యాలగూడ నీ అందివ్వాలని దాదాపు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో గతంలో ఎన్నడూ ఏ శాసనసభ్యుడు తిరగని విధంగా ప్రతీ రైస్ మిల్లుకు వెళ్లి ప్రతీ రైతుతో మాట్లాడి దగ్గర ఉండి ధాన్యానికి మద్దతు ధర వచ్చేలా రైతులకు అండగా నిలిచామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత, పార్టీ విబేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంలా అందరం కలిసి ఉంటూ అభివృద్ధి చెందాలనే సందేశాన్ని పంపుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లో 100 అడుగుల జాతీయ జండాను ఆవిష్కరించామన్నారు. నేటి బాలులే రేపటి పౌరులని పిల్లలకు మంచి విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తూ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి గురువులను గౌరవించామన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన వాడపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్షేమం కోసం 725 సంవత్సరాల తర్వాత స్వామి వారి కళ్యాణం జరిపించి మిర్యాలగూడ కీర్తిని పెంచామన్నారు.

# అల్లం కిరణ్ టాలెంట్ టెస్టుకు అపూర్వ స్పందన

### డిసెంబర్ 13న వర్ధంతి సభ

### ట్రస్టు నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి,డిసెంబర్ 8:–** అల్లం కిరణ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అపూర్వ స్పందన లభించిందని పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలకు హాజరైనట్లు ట్రస్టు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యాసరచన, టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థి నీ విద్యార్థులకు ప్రముఖుల చేత ఈ నెల 13న బహుమతుల ను మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్లో ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అల్లం కిరణ్ కుటుంబ సభ్యులు మేధావులు వివిధ ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంపైన అవగాహన కల్పిస్తారని వ్యాసరచన టాలెంట్ టెస్టులో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులు సమావేశానికి హాజరుకావాలని అన్నారు

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలపై పోరాటం చేయాలి



**గరిడేపల్లి నవభూమి:** ఈరోజు రాయినిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ కోలా నాగమణి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు ఈనెల 16 17న కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కారం కోసం వంటా మార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు 44 చట్టాలను నాలుగు చట్టాలుగా క్రోడీకరించి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం బాధాకరమని అన్నారు ఈ ఎనిమిది గంటల పని దినం పోయి 16 గంటల పనిని వస్తుందని అన్నారు గత గత టిఆర్ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ఆలంబిస్తుందని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు మధ్యాహ్న భోజన ఏజెన్సీ లకి ప్రభుత్వం ఇచ్చేది ఒక గుడ్డు కి ఐదు రూపాయలు మాత్రమే ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనసాల్సి వస్తుందని యాకూబ్ అన్నారు ఏజెన్సీలకు ఇప్పటికైనా వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆకు అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటరమణ బానోతు విజయ సురబమ్మ నాగలక్ష్మి జ్యోతి కోల నాగమణి ఎడవెల్లి పద్మ లక్ష్మీ పాల్గొన్నారు లేబర్ కోల్డ్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

**నల్లగొండ, –నవభూమి:** జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఉద్దేశ్యంతో చేపట్టిన బ్రాహ్మణవెల్లెంల–ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. ఫ్లోరోసిసతో బాధపడే తన సొం త గ్రామం, పరిసర ప్రజల ఇక్కట్లు తీర్చేందుకు 2007లో ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏఎమ్మార్పీ ద్వారా బ్రాహ్మణవెల్లెంలకు నీటి ని తీసుకువచ్చి ఇక్కడ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి లక్ష ఎకరాలకు నీరివ్వాలని పథకానికి రూపకల్పన చేశారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి ఈ పథకానికి రూ. 699కోట్లు మంజూరు చేయించారు. 2007లో సీఎం వైఎసఆర్ ఈ పథకానికి శంకుస్థాపన చేశారు.

# పెన్‌పహాడ్‌లో సెమీ క్రిస్‌మస్ వేడుకలు

**పెన్‌పహాడ్ మండలం డిసెంబర్ 08 (నవభూమి)** మండల కేంద్రంలోని తెలుగు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లో సూర్యాపేటకు చెందిన స్త్రీల సమాజం,స్థానిక సంఘం అధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్త్రీల సమాజం కార్యదర్శి యడవెల్లి సువార్త రత్నం మాట్లాడుతూ యేసుక్రీస్తు లోకరక్షకుడని ,క్రైస్తవ్యం అనేది మతం కాదని మార్గం మాత్రమేనని బైబిల్ లేఖనాల ద్వారా సువార్తను ప్రకటించారు . ఈ నెల 25న యేసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొవ్వత్తి కరిగి పోతూ ఎలా వెలుగుని పంచుతుందో క్రీసు పుట్టుక ప్రపంచానికి మానవాళికి వెలుగుని నిస్తుందని అన్నారు అనంతరం కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ యేసు రత్నం,బైబుల్ స్త్రీ కొండ రాణి,సంఘ పెద్దలు వగ్గు సామెల్ సుధ,గోరంట్ల ఏసుమణి, కట్ల కమలమ్మ, వగ్గు ప్రమీల,రజిత, కొండ గోవర్ధన్ పద్మ, ఒగ్గుకాశయ్య జయమ్మ, దాసరి కలమ్మ, చింత లింగమ్మ, సుస్మిత, ఒగ్గుఅఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యాసంగిలో వేసే వరి విత్తనాలు గురించి రైతులకి అవగాహన సదస్సు



**గరిడేపల్లి నవభూమి:** (కేవీకే)కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి అద్వర్యంలో గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమం (రావె) ప్రోగ్రామ్ లో భాగంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం హైదరాబాద్ కి చెందినా విద్యార్థినీలు గీతిక ,శ్రీవర్ధిని, నందినీ ,లావణ్య, హరిణీ ,హిరణ్మయి, కృష్ణవేణీ, మేఘనా పాల్గొన్నారు.రైతులు బధ్యా నాయక్,ప్రసాద్ ,జి.లింగయ్య, శ్రీను, కృష్ణమూర్తి, మెక్కల నర్సయ్య పాల్గొన్నారు .వివిధ వ్యవసాయ వాతావరణ మండలాలకు సిఫారసు చేసిన రకాలు :ఉత్తర తెలంగాణ: సాంబ మషూరి, జగిత్యాల మషూరి,ప్రాణహిత, పొలాస ప్రభ, జగిత్యాల సన్నాలు, తెలంగాణ సోన, అంజన, బతుకమ్మ, కూనారం సన్నాలు యం.టి.యు-1010.మధ్య తెలంగాణ: సిద్ధి, సాంబ మషూరి, సోమనాథ్,భద్రకాళి, సురేఖ, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, శీతల్, రామప్ప, తెలంగాణ సోన, బతుకమ్మ, కూనారం సన్నాలు, ఎర్రమల్లెలు, ప్రద్యుమ్న, వరాలు , యం.టి.యు-1010 దక్షిణ తెలంగాణ: సాంబ మషూరి, కృష్ణ, జగిత్యాల మషూరి, విజేత, బతుకమ్మ, కూనారం సన్నాలు, తెలంగాణ సోన, తెల్లహంస, నెల్లూరి మషూరి, యం.టి.యు-1010 యాసంగిలో అన్ని స్వల్పకాలిక రకాలు వేసుకోవచ్చు. చలి ఉధృతిని బట్టి పంటకాలం 15 నుండి 30 రోజుల వరకు పెరుగుతుంది. అందుకే చలికి ప్రత్యేక యాజమాన్యం పాటించాలి.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులు

**గరిడేపల్లి- నవభూమి:** సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసే సమయం ఆసన్నమైందని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ తెలిపారు. మండలంలోని రాయిని గూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ సమావేశం ఆదివారం కోలా నాగమణి అధ్యక్షతన జరిగింది. 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా క్రూఢీకరించి కార్మికుల హక్కులను కాల రాస్తూ కేంద్రం తీసుకొస్తున్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించకపోవడం బాధాకరమని తెలిపారు. 8 గంటల పని సమయం స్థానంలో 16 గంటల పని వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను వీడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఈనెల 16 17 వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం ఒక గుడ్డుకు ఇచ్చేది ఐదు రూపాయలు మాత్రమేనని ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలకు ఇప్పటికైనా వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ, విజయ, సురవమ్మ, నాగలక్ష్మి, జ్యోతి, నాగమణి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## చేనేత పడుగు,పేకల ఆత్మీయ కలయికను

# విజయవంతం చేయాలి

- చేనేత కార్మికులకు ఆహ్వాన పత్రాలు అందిస్తున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 08** భూదాన్ పోచంపల్లి చేనేత సమస్యల పరిష్కార సాధన చేనేత కార్మికులంత ఐక్యత ద్వారానే సాధ్యమవుతుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ అన్నారు.తెలంగాణ చేనేత కార్మిక సంఘం చేపట్టిన చేనేత పడుకో పేకల కలయిక ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఆదివారం పద్మశాలి చేనేత కార్మిక సంఘానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ చేనేత కాలనీలో తిరుగుతూ ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి ఆహ్వాన పత్రిక అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించే దిశగా పయనించాలని ఆయన కోరారు. చేనేత కార్మిక పరిశ్రమ కోసం ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని ఆయన తెలిపారు. ప్రతి చేనేత కార్మికుడికి పెట్టుబడి సాయాన్ని ఐదు లక్షల రూపాయలు తో పాటు చేనేత పొదుపు పథకాన్ని తిరిగి కొనసాగించాలని కోరారు. ప్రతి కార్మికుడికి ఆరోగ్య భీమా తో పాటు రంగుల సబ్సిడీ పథకాన్ని నగదు బదిలీగా కొనసాగించాలని ఆయన అన్నారు. దీనితో పాటు చేనేత రుణమాఫీ



కార్మికులకు భీమా ను అందించాలని ఆయన తెలిపారు. ప్రతి చేనేత కార్మికుడు రూపొందించిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కార దిశగా డిసెంబర్ 10న బాగ్లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనానికి కార్మికులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరై ఐక్యత చాటాలని ఆయన కోరారు.వీరితోపాటు ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ,రాష్ట్ర చేనేత నాయకుల కూరపాటి రమేష్ ,టై అండ్ డై అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, చేనేత జిల్లా నాయకులు ఎలే బిక్షపతి , మాజీ అధ్యక్షులు మంగళపల్లి శ్రీహరి,ఉపాధ్యక్షులు భరతభూషణం , ,ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్ ,సహాయ మకార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్ కూరపాటి భాస్కర్, కటికం శ్యాంసుందర్, పోట్ట బత్తిని వేణు, తదితరులు ఉన్నారు

## నాగేంద్రస్వామి ఆలయ నిర్మాణ భూమి పూజలో

# పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 8:-** మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్ లో ఆదివారం శ్రీ నాగేంద్రస్వామి దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులని, ఆలయం నిర్మాణంలో సహకారిస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు రూ 1 లక్ష 16వేల రూపాయలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాదరావు, కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ పాల్గొన్నారు.



# ప్రింటెడ్ చీరలను అరికట్టాలని ఎంపీ చామలకు వినతి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిని అందిస్తున్న చేనేత నాయకులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 08** పోచంపల్లి టైఅండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కత్ వస్త్రాల మాదిరిగా ప్రింటెడ్ చీరల రూపొందిస్తున్న మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని హైదరాబాదులోని ఇండియా టెక్స్టైల్ స్టాండింగ్ కమిటీ మెంబర్, భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో వారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్ తో పాటు ప్రొఫెసర్ తడక యాదగిరి వారితో విన్నవిస్తూ ఇప్పటికీ ప్రింటెడ్ ఇక్కత్ చీరల దాటికి చేనేత కార్మికుల పూర్తిగా పని లేకుండా పోయిందనివారు తెలిపారు. చేనేత వస్త్రాలకు గిరాకులు లేక వస్త్రాలు పేరుకుపోతున్నాయని వారు తెలిపారు . ముఖ్యంగా అహ్మదాబాద్ తమిళనాడు కేరళ ప్రాంతంలో ప్రింటింగ్ అవుతున్నాయని ప్రింటింగ్ చేసే మిల్లులపై దాడులు నిర్వహించి పరిశ్రమ మనుగడ ను కాపాడాలని వారి కోరారు . ఈ కార్యక్రమంలోటై అండ్ డై గౌరవాధ్యక్షులు కర్నాటి బాలరాజ్, ఉపాధ్యక్షులు కుడికాల రామ్ నరసింహ, సహాయ కార్యదర్శి గంజి బాలరాజ్, కోశాధిపతి మంగళపల్లి రమేష్, ఎ కే ఎల్ బి వర్తక సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు, టై అండ్ డైకార్యవర్గ సభ్యులు సీత భవాని, సీత కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నాగులపహాడ్‌లో కాంగ్రెస్ పార్టీ దిమ్మ శంకుస్థాపన

## గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య ఆధ్వర్యంలో

**పెన్‌పహాడ్, డిసెంబర్ 8( నవభూమి)** మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ దిమ్మ శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య. ఈ సందర్భంగా ఒగ్గు దేవయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నాగులపాడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ దిమ్మ లేకపోవడం బాధాకర విషయం అని ఇట్టి విషయాన్ని సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలపగా వారు స్పందించి దామోదర్ రెడ్డి పిలుపుమేరకు పెన్ పహాడ్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు సహాయ సహకారాలతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ దిమ్మ శంకుస్థాపన చేయడం సంతోషకరమని వారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకరమది దామోదర్ రెడ్డి,మీసాల సోమయ్య,మీసాల ఇంద్రయ్య,చింతలచెరువు హరీష్,మేడి నాగయ్య,లింగయ్య, చిన్న రాములు, పెద్ద రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లోరైడ్ పీడను,మూసీ కాలుష్యాన్ని

# తరిమికొడతాం



**నల్లగొండ, –నవభూమి:** నల్లగొండ జిల్లా పోరాటాల చరిత్రకు పెట్టింది పేరు.. ఈ గడ్డ పేరు తలిచినా, ఈ గాలి పీల్చినా ఒళ్లు పులకరిస్తుంది.. అలాంటి గడ్డను పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ పీడని, మూసీ కాలుష్యాన్ని తరిమికొడతాం.. సాయుధ రైతాంగ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఏ ప్రజా ఉద్యమమైనా నల్లగొండ ముందుంది.. కొండా లక్ష్మణ్‌బాపూజీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, ధర్మభిక్షం వంటి యోధులు, శ్రీకాంతాచారి వంటి బిడ్డలు నడయాడిన నేల ఇది.. ఎందరో యోధులకు నిలయమైన ఈ జిల్లాను సస్యశ్యామలం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.. అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన పూర్తిచేసి తీరుతామని, అడ్డుకునేవారి సంగతిని ప్రజలే తేల్చాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం వస్తే నల్లగొండ జిల్లా బాగుపడుతుందని భావించారని, కానీ సమైక్య రాష్ట్రంలో కంటే గడచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే ఎక్కువ వివక్షకు గురైందన్నారు. జిల్లాలో ఎస్ఎల్‌బీసీని పదేళ్లు పూర్తిగా పక్కనబెట్టారని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఫ్లోరైడ్‌పీడతోపాటు 3.50లక్షల ఎకరాలకు సాగునీరు, ఈ ప్రాంతాలకు తాగునీరు వచ్చేదన్నారు. వివక్షకు నిరసనగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 12కు 11 సీట్లలో భారీ మెజార్టీలతో కాంగ్రెస్ నేతలను గెలిపించారని, రెండు ఎంపీ సీట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. నల్లగొండ ఎంపీగా రఘువీర్‌ను దక్షిణ భారతదేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించారని, అందుకు కృతజ్ఞతలు అన్నారు. తమ ప్రభుత్వంలో జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికే నీటిపారుదలశాఖ బాధ్యత అప్పగించామని, ఆయన నేతృత్వంలో ఎస్ఎల్‌బీసీ మొదలు చిన్న ప్రాజెక్టుల వరకు అన్నింటినీ పూర్తిచేస్తున్నారని, నిధులను కూడా గ్రీన్ ఛానల్‌లో ఉంచి విడుదల చేస్తున్నామని తెలిపారు. ఎస్–ఎల్‌బీసీ, బ్రాహ్మణవెల్లెంల, డిండి లిఫ్టు, మూసీ ప్రక్షాళన అన్ని ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేస్తామన్నారు. రీజనల్ రింగురోడ్డు నిర్మాణం చేపడతామని, నల్లగొండకు ఔటర్ రింగురోడ్డు వెంకట్‌రెడ్డి నేతృత్వంలో మంజూరైందని పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాల కూడా మంజూరైందని, త్వరలో డెంటల్ కళాశాల కూడా ఇస్తామని పేర్కొన్నారు. నల్లగొండకు ఏది అడిగితే అది ఇవ్వడం ఇందిరమ్మ ప్రభుత్వంగా తమ బాధ్యతని పేర్కొన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి తామంతా జట్టుగా పనిచేస్తామన్నారు. సీఎం పర్యటన సాగుతుండగానే జీవోలు విడుదల నల్లగొండ జిల్లాలో సీఎం పర్యటన కొనసాగుతుండగానే మరోవైపున జిల్లాకు వివిధ పథకాలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. జిల్లాలో ఐదు కీలకమైన రోడ్లకు రూ. 204కోట్లు మంజూరు చేశారు. నల్లగొండలోని లతీఫ్ సాహెబ్ గుట్టపైకి ఘాట్‌రోడ్డుకు, బ్రహ్మంగారి మఠం శివాలయం రోడ్డుకు రూ. 140కోట్లు, అనిశెట్టిదుప్పలపల్లి–ఖాజీరామారం రోడ్డు, నల్లగొండ–నకిరేకల్ పీడబ్ల్యూడీ పజ్జూరు రోడ్డ విస్తరణకు రూ. 20కోట్లు, సాగర్‌రోడ్డు నుంచి కనగల్‌కు రూ. 14కోట్లు, చర్లపల్లి నామ్ రోడ్డు నుంచి పిట్లంపల్లికి రూ. 16కోట్లు, నార్కపల్లి నుంచి మంద్ర రోడ్డు విస్తరణకు రూ. 14కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా దామరచర్ల నామ్ రోడ్డు నుంచి యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ వరకు నాలుగు లేన్ల నూతన సీసీరోడ్డు నిర్మాణానికి రూ. 236కోట్లు మంజరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్సాహంగా పాల్గొన్న నేతలు సీఎం పర్యటనలో ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నేనావత్ బాలూనాయక్, వేముల వీరేశం, మందుల సామేలు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, ఉత్తమ్‌పద్మావతి, కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, కార్పొరేషన్ల చైర్మన్లు పటేల్ రమేషరెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అద్దంకి దయాకర్, పున్నాకైలాష్‌నేత, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సభ విజయవంతంతో జోష్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న సభ విజయవంతం కావడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లాలో ప్రతిష్ఠాత్మక బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల పథకం, యాదాద్రిపవర్‌స్టేషన్‌లో తొలి యూనిట్‌లో విద్యుదుత్పత్తి, మెడికల్ కళాశాల భవనాలను సీఎం ప్రారంభించారు. వీటితోపాటు పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమ చరిత్ర, ప్రగతి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను, లక్ష్యాలను సీఎం వివరించడం సభికులను ఆకట్టుకుంది. ఉదయం నుంచే భారీగా జనం నియోజకవర్గాల నుంచి తరలివచ్చి కూర్చున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ప్రారంభం కాగానే కార్యకర్తలు చప్పట్లతో కేరింతలు కొట్టారు. జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ చేయడంతో నల్లగొండ పట్టణం కిక్కిరిసింది. అన్ని రోడ్లు వాహనాలతో నిండిపోయాయి. పట్టణంలో నలువైపులా, అన్ని రహదారులను సీఎం స్వాగత ఫ్లెక్సీలతో నింపేశారు. సీఎం ప్రసంగం యావత్తూ జిల్లా గొప్పదనాన్నిచాటుతూ సాగడంతో పాటు, జిల్లాకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని చాటడం సభికుల్లో చర్చకు దారితీసింది. జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని, తమ పార్టీని ఆదరించిన ఈ జిల్లా రుణం తీర్చుకునేలా పనిచేస్తామని సీఎం సహా మంత్రులు ప్రకటించారు. మొత్తంగా సభ ఘనంగా జరగడం, జనం భారీగా హాజరవడంతో మంత్రి, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా కనిపించారు. ఇదిలా ఉండగా, విజయోత్సవ సభలో నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి తన ఆటపాటలతో అలరించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై, మంత్రి వెంకట్‌రెడ్డిపై ఆయన పాడిన పాటలు ఉత్సాహపరిచాయి. నా జన్మ ధన్యమైంది : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీ.వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం జాతికి అంకితం కావడంతో తన జన్మ ధన్యమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం పర్యటన ముగిసిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు తన రాజకీయ స్వప్నంగా అభివర్ణించారు. రాష్ట్రంలో దశాబ్దకాలంలో మారిన రాజకీయ పరిణామాలతో ప్రాజెక్టు నిలిచిపోతే మనసు ఎంతో వేదనకు గురైందన్నారు. అంతకుముందు పైలాన్ స్తూపావిష్కరణ వద్ద కూడా సీఎం రేవంత్‌రెడ్డికి వెంకట్‌రెడ్డి మర్యాద పూర్వక నమస్కారం చేశారు. సీఎం కూడా కోమటిరెడ్డిని అభినందిస్తున్నట్టు ప్రతి నమస్కారం చేశారు.